بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 09.03.2018 (Telugu)**

## మానవుడు తమ కోరికలు, ఉద్ధేశములను వీడి అల్లాహ్ తఆలా ఆస్థానములో రానంత వరకు అతడేమియును పొందలేడు. అల్లాహ్ తఆలా కొరకు సర్వము త్యాగము చేయుటకు సిద్ధమైన వారికే సకల ప్రాపంచిక గౌరవములు ప్రసాదించబడును - అతనికి ప్రాముఖ్యత, ఆమోదము లభించును

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 09.03.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల త్యాగములు, వారి స్థాయి, అంతస్తు, వారికి లభించిన అల్లాహ్ తఆలా వరములను ప్రస్తావించుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు ఒక చద్దరు కప్పుకొని తన మిగతా ధనము, సామాగ్రి మొత్తం అల్లాహ్ తఆలా మార్గములో సమర్పించిరి. కాని అల్లాహ్ తఆలా వారికి ప్రసాదించినదేమిటి? మొత్తం అరబ్‌నకు వారిని రాజుగా చేసెను. వారి ద్వారనే ఇస్లాంనకు పునర్జన్మ ప్రసాదించెను. ధర్మభ్రష్టులైన అరబ్‌ను మరల జయించి చూపెను. ఎవరు ఊహించనిది వారికి నొసంగెను. ఈ విధముగా వారి సత్యము, విశ్వసనీయత, వినమ్రత, సానుభూతి ప్రతి ముస్లిమునకు ఆదర్శము. అనుచరుల జీవితపు ఉదాహరణ ప్రవక్తలందరిలోని ఏ ప్రవక్త జీవితములో లభించదు. వాస్తవమేమనగా మానవుడు తమ కోరికలు, ఉద్ధేశములను వీడి అల్లాహ్ తఆలా ఆస్థానములో రానంత వరకు అతడేమియును పొందక తనకు నష్టము కలిగించుకొనును. కాని అతడు సర్వ తుచ్ఛ కోరికలు, ఉద్ధేశముల నుండి దూరమై, ఒట్టి చేతులు, పవిత్ర హృదయముతో అల్లాహ్ తఆలా ఆస్థానములో హాజరైనచో అల్లాహ్ తఆలా అతనికి ప్రసాదించును, అతనికి సహకరించును. కాని మానవుడు మరణించుటకు సిద్ధమగుట ఇందుకు తప్పనిసరి. అతని మార్గములో అవమానము, మరణమును లెక్క చేయకూడదు. ప్రపంచము నాశనమయ్యేదే. ఎవరు ఇందులో శాశ్వతముగా వుండలేరు. జీవితమును అల్లాహ్ తఆలా కొరకు విడిచినవానికే జీవితపు ఆనందము లభించును. ఇందుకే అల్లాహ్ తఆలా ప్రియుని పట్ల అల్లాహ్ తఆలా ప్రపంచములో ఖ్యాతిని వ్యాపింపజేయును. ప్రాపంచికులు ఈ ఖ్యాతి కొరకే వేలాది ప్రయత్నములు చేయుదురు. ఏదో ఒక రకంగా బిరుదు లభించాలని లేదా ఏదో ఒక చోట గౌరవము లభించాలని లేదా ఒకరి ఆస్థానములో పదవి లభించి పదవిదారులలో చేరాలని ప్రయత్నింతురు. అల్లాహ్ తఆలా కొరకు సర్వము త్యాగము చేయుటకు సిద్ధమైన వారికే సకల ప్రాపంచిక గౌరవములు ప్రసాదించబడును అతనికి ప్రాముఖ్యత, ఆమోదము లభించును. అల్లాహ్ తఆలా కొరకు త్యాగము చేయువారికి సర్వము లభించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రపంచ ప్రభుత్వముల కొరకు ఎవరైనా కొంచెం త్యాగము చేసినచో అతనికి ఫలితము లభించును. అల్లాహ్ తఆలా కొరకు కోల్పోయిన వ్యక్తికి ఏమియును లభించదా? తాము దైవమార్గములో సమర్పించినది అల్లాహ్‌తో పొందనంత వరకు వారు మరణించరు. అల్లాహ్ తఆలా ఎవరి ఋణము వుంచుకోడు. కాని ఈ విషయములను నమ్మువారు, వీటి వాస్తవమును పొందువారు చాలా తక్కువే వున్నారు. ఈ సత్యము, విశ్వసనీయత, సానుభూతి చూపువారి ఉదాహరణలు మనకు ఎంత గొప్పగా కనిపించుననగా మానవుడు ఆశ్చర్యపోవును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వారి ప్రేమ దిశను మార్చివేయడమే కాక ఆ ప్రేమల ప్రమాణములను ఉన్నత స్థాయికి చేర్చెను. దాని ఉదాహరణ ప్రపంచములో ఎక్కడా లభించదు. అనుచరులు తమ సర్వ తుచ్ఛ కోరికల నుండి దూరమైరి. పవిత్ర హృదయముతో, అల్లాహ్ తఆలా కొరకు వినమ్రులై అల్లాహ్ తఆలా ప్రీతిని ఆశించుచు తమ జీవితములను గడిపేవారై యుండిరి. ఈ పరిస్థితిలో అల్లాహ్ తఆలా కూడ నొసంగును, అమితంగా నొసంగును. మనము అనుచరుల జీవితములలో ఈ విషయములను పొందవచ్చును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అనుచరులలోని కొందరి సంఘటనలను ఇప్పుడు నేను ప్రస్తావింతును. వారే విధముగా తమ మనసులను అల్లాహ్ తఆలా ఇష్టానుసారము మలచుకొనిరి. వారెటువంటి ఉదాహరణలు చూపిరి.

అనుచరులైన హజ్రత్ ఇబాద్ బిన్ బషర్ యవ్వనములోనే అనగా సుమారు 35 సం॥ల వయసులోనే అమరులైరి. వారి ప్రార్థన, పవిత్ర ఖుర్ఆన్ పఠనము గురించి సంఘటన తెలుపుచు హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్హా ఇట్లనిరి. ఒక రాత్రి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తహజ్జుద్ సమయమున నిద్ర లేచిరి. అప్పుడు మస్జిద్ నుండి పవిత్ర ఖుర్ఆన్ పఠన శబ్దము వచ్చుచుండెను. ఇది ఇబాద్ స్వరమా అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. వారే వున్నట్లున్నారని హజ్రత్ ఆయిషా అనిరి. ఓ అల్లాహ్ ఇబాద్‌ను కరుణించుమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేసిరి. తమ రాత్రులలో పవిత్ర ఖుర్ఆన్ పఠనము చేసి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలను నేరుగా పొందినవారెంత అదృష్టవంతులు. తమ ఒక స్వప్నము వలన తాను అమరుడనవుతానని హజ్రత్ ఇబాద్‌నకు నమ్మకముండెను. కనుక యమామ యుద్ధములో వారి ఈ స్వప్నము పూర్తి అయ్యెను. చాలా ధైర్య సాహసాలతో యుద్ధము చేయుచు వారు అమరులైరి.

చరిత్ర ద్వారా మనకు మరో అనుచరులైన హరామ్ బిన్ మల్‌హాన్ గురించి తెలియును. వీరు ప్రజలకు ఖుర్ఆన్ నేర్పేవారు, పేదలకు, అస్‌హాబె సుఫ్ఫకు సేవలందించేవారు. మాకు కూడ ఇస్లాం గురించి తెలియుటకు, మేము కూడ ఇస్లాంలో చేరుటకు, ప్రచారము కొరకు మాతో కొందరిని పంపగలరని బనీ ఆమిర్ ఒక బృందము రూపములో వచ్చి విన్నవించగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హరామ్ బిన్ మల్‌హాన్‌ను అధ్యక్షునిగా చేసి ఒక బృందమును బనీ ఆమిర్‌తో పంపిరి. ఈ బృందము అక్కడికి చేరుకున్న తరువాత ఏదో అపాయమున్నదని, వీరి ఉద్దేశము సరిగ్గా లేదని హరామ్ బిన్ మల్‌హాన్‌నకు అనుమానము వచ్చెను. జాగ్రత్తగా వుంటూ అందరు ఒకే సారి అక్కడికి పోకూడదని వారు తమ తోటివారితో అనిరి. అందుకే మీరందరు ఇక్కడే వుండండి. నేను మరొక వ్యక్తి అక్కడికి వెళుతాము. వారు మాతో మంచిగా వ్యవహరించినచో మీరు కూడ రావచ్చును. వారు మాకు నష్టము కలిగించినచో మీరు పరిస్థితులను బట్టి నిర్ణయము తీసుకోగలరు. హరామ్ బిన్ మల్‌హాన్ వారి అనుచరులు వారి వద్దకు చేరుకోగా బనీ ఆమిర్ నాయకుడు ఒక వ్యక్తికి సంజ్ఞ చేయగా అతడు వెనుక నుంచి హరామ్ బిన్ మల్‌హాన్ పై బర్ఛితో దాడి చేసెను. వారి మెడ నుండి రక్తము ప్రవహించడం మొదలయ్యెను. వారు ఆ రక్తమును తమ చేతులలో తీసుకొని ఇట్లనిరి. కాబా దేవుని ప్రమాణము! నేను సఫలమైనాను. వారి మరో అనుచరున్ని వారు హత్య చేసిరి. వారిట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! మా త్యాగములను ఆమోదించుము. మా పరిస్థితిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలుపుము. కనుక హజ్రత్ జిబ్రాయీల్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అనుచరుల సలాం అందించి, అక్కడి పరిస్థితులు, అమరత్వ సమాచారము అందించెను. వారందరు అమరులైనారని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు (మదీనాలో వున్న) అనుచరులకు సమాచారమందించిరి. ఈ అమరత్వము వలన వారికి చాలా దుఃఖము కలిగెను. వారు 30 రోజుల వరకు ఆయా వర్గములకు వ్యతిరేకంగా ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! ఈ హింసకు పాల్పడిన వారిని నీవే శిక్షించుము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అమరత్వములను చాలా గొప్పగా వర్ణించిరి. ఈ ప్రేమానురాగము, ధర్మము కొరకు మహా గొప్ప త్యాగమును ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి. ప్రేమ అన్ని పనులు చేయించును. ఒక వ్యక్తి ఒకరి ప్రేమికునిగా మారెను. ప్రియుని కొరకు అతడేమేమి చేయును. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ పరిస్థితి చూడండి! మక్కాలో వారికి ఎన్ని బాధలు కలిగినవి. వాటిలోని కొన్నింటిని ఆచరించుము. వివిధ రకాల బాధలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పురుషులే కాక స్త్రీలు కూడ ఎంతటి బాధలను ఎదుర్కొన్నారనగా వాటిని ఊహించి శరీరము వణుకును. అప్పుడు వారు మక్కా వారితో కలిసిపోయినచో వారికి చాలా గౌరవము లభించేది. ఎందుకనగా వారు పరస్పరం సోదరులే. బాధలు, ఇబ్బందుల తూఫానులో కూడ వారు సత్యముపై నిలిచిరి. సత్యము పట్ల ప్రేమ వారి హృదయములో వున్నందు వల్లనే ఆ ఆనందము, సంతోషము పొందిరి.

అల్లాహ్ తఆలాచే లభించిన ఆనందము తరువాత ఒక కీటకటము వలె నలిగి మరణించుటకు సిద్ధమగుదురు. కాబా దేవున్ని పొందినానని ఒక అనుచరుడు అనెను. కఠినాతి కఠిన బాధలు కూడ విశ్వాసికి సులభమైపోవును.

హతమగుటకు సిద్ధమగుటయే విశ్వాసి లక్షణము. క్రైస్తవుడైపో లేదా హతమగుదువని ఒకరిని అన్నచో అతని నోటి నుండి ఏ శబ్దము వచ్చునో చూడవలెను. అతడు మరణించుటకు సిద్ధమగునా లేదా క్రైస్తవుడగుటకు ప్రాధాన్యతనిచ్చునా. మరణించుటకు అతడు ప్రాధాన్యతనిచ్చినచో నిజమైన విశ్వాసి అగును. లేనిచో అతడు అవిశ్వాసి అగును. విశ్వాసులపై పడే కష్టముల వలన వారు అంతర్గతంగా ఆనందపడుతారు. ఈ ఆపదలలో ఆనందము లేనిచో సందేశహరులు కష్టముల ఒక సుదీర్ఘ కాలమును ఎలా భరించారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి అనుచరులలో ఎటువంటి స్ఫూర్తి నింపెననగా మరణించే సమయమున కూడ కాబా దేవుని ప్రమాణము మేము సఫలమైనాము, మేము దేవున్ని పొందినామని అందురు. వీరు సత్కార్యములు చేసేవారు. వారిపై దౌర్జన్యములు చేయబడినప్పుడు తిరిగి దౌర్జన్యమునకు దిగే బదులు త్యాగములు చేసేవారు. మేము అమరులమైనాము లేదా అమరులమైనచో మేము స్వర్గములో ప్రవేశిస్తామని నేడు కొన్ని వర్గములు అంటున్నాయి. వారిలా లేకుండిరి. వారు హింసకు వ్యతిరేకంగా యుద్ధము చేసేవారు, హింసను వ్యాపింపజేసేవారు కాదు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఒక అన్సారి అనుచరులు. వీరు ఉహద్ యుద్ధములో అమరులైరి. ఒక స్వప్నము లేదా అల్లాహ్ తఆలా ద్వారా పొందిన సంజ్ఞ వలన ఈ యుద్ధములో అందరికంటే ముందు నేను అమరుడనైతానని వారికి నమ్మకముండెను. కనుక అటులనే జరిగెను. హజ్రత్ అబ్దుల్లాహ్ అమరత్వము, త్యాగమును అల్లాహ్ తఆలా ఏ విధముగా ఆమోదించినాడో ఇట్లు ప్రస్తావన గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ కుమారున్ని దుఃఖములో చూచి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అమరులైన తర్వాత అల్లాహ్ తఆలా మీ తండ్రిని తన ముందు కూర్చొనబెట్టి ఇట్లనెను. నాతో నీవు ఏది కోరినా నేను పూర్తి చేయుదును. హజ్రత్ అబ్దుల్లాహ్ తన దేవునితో ఇట్లు వేడుకొనెను. ఓ నా దేవుడా! నేను దాసునిగా హక్కు చెల్లించలేదు. నీ ముందు ఏ ముఖము పెట్టుకొని అడుగను. నీ దయ, కరుణతో ఏదో అనుగ్రహించుము. అనంతరం ఇట్లనిరి. ఓ అల్లాహ్! అయినను నా కోరిక నీవు అడిగినచో నన్ను నీవు మరల ప్రపంచములో పంపుము. తద్వారా నేను నీ ప్రవక్త వెంట నిలిచి శత్రువులను ఎదురించి మరల అమరత్వము పొంది నీ దగ్గర రావాలని కోరుకుంటున్నాను. మరణించిన వ్యక్తిని ప్రపంచములో తిరిగి పంపనని నేను నిర్ణయించినందున నీ ఈ కోరికను పూర్తి చేయలేను.

హజ్రత్ అమర్ బిన్ జమూహ్ త్యాగ స్ఫూర్తి ప్రస్తావన ఇట్లు గలదు. వారికి కాలు నొప్పి వున్నందున బదర్ యుద్ధములో పాల్గొనకూడదని వారి పిల్లలు నిలువరించిరి. ఉహద్ సందదర్భము వచ్చినప్పుడు వారు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఇట్లు వేడుకొనిరి. నా కాలి నొప్పి వలన నా కుమారులు యుద్ధములో పాల్గొనకూడదని నా పిల్లలు అంటున్నారు. కాని మీతో కలిసి నేను యుద్ధములో పాల్గొనాలని ఆశించుచున్నాను. అల్లాహ్ తఆలా నాకు అమరత్వము అనుగ్రహిస్తాడని, నా కుంటి కాలు వలన నేను స్వర్గములో ప్రవేశిస్తానని అల్లాహ్ ప్రమాణముగా ఆశించుచున్నాను. నీవు ఇటులనే కోరుకుంటున్నచో నీవు పాల్గొనవచ్చునని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. కనుక హజ్రత్ ఉమర్ యుద్ధములో పాల్గొని, ఉహద్ మైదానములో అమరులైరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వీరు విశ్వాసములో చాలా ముందుండిరి. ఏ అనుచరుని సంఘటన తీసుకున్నా నమ్మకములో దృఢముగా వుండిరి. వినమ్రత, అల్లాహ్ తఆలా కొరకు త్యాగములు సమర్పించుటకు సదా సిద్ధముగా వుండేవారు. ఉహద్ యుద్ధములో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందట ఢాలుగా నిలబడే అనుగ్రహము హజ్రత్ అబూతల్హాకు లభించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. కారణములు శూన్యమైనను అల్లాహ్ తఆలా తరపున తెలిసిన విషయము జరిగి తీరును. నా మార్గములో వెళ్లిన వ్యక్తి مُرٰغَمًا کَثِیۡرًا అనగా అనేక అవకాశములు, ఆహారము పొందుతారని అల్లాహ్ తఆలా తెలుపుచున్నాడు. సదుద్దేశముతో ముందడుగు వేసిన వ్యక్తికి తోడుగా అల్లాహ్ తఆలా వుండును. మానవుడు వ్యాధికి గురైనను అతని వ్యాధి దూరమగును. అనుచరుల ఉదాహరణను చూడుము. గౌరవనీయ అనుచరులలో ప్రవక్తలందరి ఉదాహరణలు గలవు. అల్లాహ్ తఆలాకు కర్మలే ఇష్టముండును. వారు మేకల వలె తమ ప్రాణములు సమర్పించిరి. హజ్రత్ ఈసా అలైహిస్సలాం పట్ల వారి అనుచరులకు అనుమానముండెనని పవిత్ర ఖురఆన్ ద్వారా తెలియును. అందుకే వారు మాయిదహ్ (వరముల పళ్ళెము) దింపమని అడిగి ఇట్లనిరి. ونعلم ان قد صدقتنا అనగా నీవు సత్యవంతుడవా లేక అసత్యుడవా ఋజువగును. వరముల పళ్ళెము దిగనంత వరకు వారికి నమ్మకము కలుగలేదని తెలుస్తున్నది. అనుచరులు ఎంత కష్టమైన జీవితము గడిపినారో మరెక్కడ సామెత లభించదు. అనుచరుల వర్గము విచిత్ర వర్గము. గౌవరించదగ్గ, ఆచరిందగ్గ వర్గమది. వారి

హృదయములు నమ్మకముతో నిండి వుండెను. నమ్మకము కలిగిన తరువాత మొదట ధనము ఖర్చు చేయుటకు మనసు కోరును. నమ్మకము పెరిగిన తరువాత అల్లాహ్ తఆలా కొరకు ప్రాణము సైతం ఇచ్చుటకు సిద్ధమైతాడు. ఈ నమ్మకము కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వలన పెరుగుచూనే పోవును. ఈ అనుచరుల రోజువారి పనులు కూడ ప్రవక్తతో ప్రేమను తెలుపు విచిత్ర దృశ్యములను చూపును. ఎలా అవకాశము లభించును, ఎలా ప్రేమను చూపవలెనని ప్రయత్నించేవారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ గురించి ఇట్లు ప్రస్తావన గలదు. సామాన్య రోజులలో కూడ ఎలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమ, విశ్వసనీయత చూపాలని ఆలోచించేవారు. కుమారుడు ముస్లిముడై తండ్రి ముస్లిం కానిచో కష్టములే. ఒక బలహీన ముస్లిం బంధువు ఇస్లాంలో చేరినచో ఇతర ధనిక బంధువులు ఇబ్బంది పెడుతారు. హజ్రత్ అమర్ బిన్ జమూహ్ కంటే ముందు వారి కుమారుడు బైఅత్ చేసెను. వారు ప్రతి రోజు రాత్రి తండ్రి విగ్రహమును తీసి చెత్తలో పడేసేవారు. కనుక తండ్రి చాలా కోపగించుకునేవారు. తుదకు అలసిపోయి అమర్ బిన్ జమూహ్ ఇట్లనిరి. నేను దేవునిగా భావించే విగ్రహము తనను రక్షించుకోలేని యెడల నన్ను ఎలా రక్షించును. అందుకే వారు ఇస్లాం స్వీకరించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తమ అనుచరులతో గల ప్రేమ విధానము, వారి పవిత్ర శక్తి వలన అనుచరులకు అల్లాహ్ తఆలాతో ఏర్పడిన సంబంధము, అల్లాహ్ తఆలా కూడ ఒక్కోసారి నేరుగా లేదా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి ఈసల్లం ద్వారా వారిని కరుణించేవాడు.

హజ్రత్ ఉబై బిన్ కాబ్‌నకు అల్లాహ్ తఆలాతో గల సంబంధ సంఘటన బుఖారిలో ఇట్లు గలదు. నేను నీకు పవిత్ర ఖుర్ఆన్ చదివి వినిపించాలని అల్లాహ్ తఆలా నన్ను ఆదేశించాడని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో అనిరి. అల్లాహ్ తఆలా నా పేరు ఉచ్చరించి అన్నాడా ? అని హజ్రత్ ఉబై బిన్ కాబ్ ఆశ్చర్యముతో అడిగిరి. అవును నీ పేరు పలికి అల్లాహ్ తఆలా అన్నాడని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. ఫలితముగా హజ్రత్ ఉబై బిన్ కాబ్ మనోభావాలకు గుర్రై రోధించసాగిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి لم يكن الذين كفروا అనగా అల్‌బయ్యినహ్ అధ్యాయము చదివి వినిపించిరి. ఈ విషయము విని మీరు చాలా సంతోషించి వుంటారని ఒకరు ఉబై బిన్ కాబ్‌ను అడిగిరి. అల్లాహ్ తఆలా శుభములు, వరములను చూచి, గుర్తు చేసుకొని ఆనందపడమని అల్లాహ్ తఆలా చెప్పినందున నేనెందుకు సంతోషించకుండా వుంటానని వారు సమాధానమిచ్చిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. క్రమేణ ప్రగతి చెందుచు ఉన్నత స్థాయికి చేరిన అనుచరులు వీరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ప్రపంచము ఎన్నడు పొందనిది అనుచరులు పొందిరి. ఎవరు చూడనిది వారు చూచిరి. అనుచరుల కాలమును చూచినచో వారు చాలా సాధారణముగా వుండేవారు. దైవ శాసన కాంతులతో వారు ప్రకాశించేవారు, మానసిక మలినము నుండి పవిత్రముగా వుండేవారు. قد افلح من زكها నకు ప్రతిరూపంగా వుండిరి. అనుచరలు ఎంతగా సత్యమును చూపినరానగా కేవలము విగ్రహారాధన, అన్యారాధనను వీడడమే కాక ప్రాపంచిక కోరికను కూడ వీడిరి. వారు దేవున్ని చూడసాగిరి. దైవమార్గములో వారెంతగా సమర్పితులైనారనగా వారిలోని ప్రతి ఒక్కరిలో ఇబ్రాహీమ్ వుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక శరీరము వలె వుండిరి. వారి అనుచరులు వారి అవయవముల వలె వుండిరి. అనుచరుల సరియైన స్థాయిని గుర్తించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కలిగించుగాక! వారి అడుగుజాడలలో నడుచుచు తమ వినమ్రత, విధేయతను పెంచుకొనుటకు అనుగ్రహించుగాక! (ఆమీన్)

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................